www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 245 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24 సోమవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 245 | Rangareddy | Editor : Yela.Purushotham | 24 Monday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## నగరనిజం
## జిల్లా అనుబంధం

## అందరి వాడు సహజ కవి అందెశ్రీ



ఖమ్మం,( నగర నిజం బ్యూరో) నవంబర్ :23 అందరివాడు మన సహజ కవి అందె శ్రీ స్ఫూర్తి తో ప్రజలలో మమేక మై తెలంగాణ అస్తిత్వం, గౌరవాన్ని నిలుపుతూ మనం ముందుకు కదలాలని ప్రముఖ న్యూరో సర్జన్ , డాక్టర్ జగదీష్ పిలుపునిచ్చారు. లంబాడీ హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పీ ఎస్ ) , వీర నారీమణుల ఆశయ సాధన సమితి, తెలంగాణ బహుజన జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ బద్రూ నాయక్ అధ్యక్షతన బీ కే బజార్ లో జరిగిన ప్రజా కవి, సహజ కవి అందెశ్రీ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంచి మనసు, మంచి మానవ సంబంధాలు సమాజంలో మనకు మంచి పేరును తీసుకొస్తా యన్నారు. మన కవి అందెశ్రీ అలాంటి వాడేనని, అందుకే ఆయన అందరి వాడు అయ్యారని తెలిపారు. లంబాడీ హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పీ ఎస్ )రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ బద్రూ నాయక్ మాటాడుతూ పేదరికం లో పుట్టి , పేదరికం లోనే పెరిగి, ఆ పేదరికం లోనే చివరి శ్వాస తీసుకుంటూ .... ప్రతిక్షణం తెలంగాణ గానం , తెలంగాణ ప్రజల అస్తిత్వ పోరాటం చేసిన ప్రజా కవి, సహజ కవి అందెశ్రీ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఆయన గేయం సకల జనులకు ఏకం చేసిందని తెలిపారు. పామరుడు అయినా పండితుడు వలె గేయ రచనలతో పాటు తానే సొంతంగా గానం చేసిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమకారులకు మాత్రమే కాకుండా సకల జనులకు ఆదర్శనీయుడని పేర్కొన్నారు. తొలుత అందెశ్రీ చిత్రపటం తో పాటు గద్దర్, బెల్లీ లలిత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, ఫాతిమా షేక్ , సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు కూడా పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ ఎస్.కె . నజీమా, వివిధ సంఘాల నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , నకరికంటి సంజీవరావు , హనుమంతరావు , రిటైర్డ్ సీఐ నాగయ్య , రవీంద్ర నాయక్ , మురళి నాయక్ , వీరన్న మహిళ నాయకురాలు భూక్య జ్యోతి , ప్రమీల, ఝాన్సీ, కవిత, పి. లక్ష్మి, సుధా, మరియా, కోమలి, సుజాత, సునీత, నాగమణి, రాధిక తదితరులు పాల్గొనగా పమ్మి రవి , పాగె వెంకన్న , కొమ్ము రమా , జాంబవ గర్జన లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## శంషాబాద్‌లో ఘనంగా జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజు ముదిరాజ్ గృహప్రవేశ మహోత్సవం

### వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి





రాజేంద్రనగర్,నవంబర్ 23(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్, శంషాబాద్ మండల్ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ నూతన గృహప్రవేశ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం నాడు జరిగిన ఈ వేడుకలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయం రోడ్డులో నీరటి తన్వి రాజు ముదిరాజ్ నూతన గృహాన్ని నిర్మించారు. ఈ నేపథ్యంలో పరిమిత సంఖ్యలో ఆదివారం నాడు కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖుల మధ్యన గృహప్రవేశ వేడుకను జరుపుకున్నారు. ఈ మేరకు ఇంటి లగ్నంతో పాటు భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం వేడుకను నిర్వహించారు నీరటి తన్వి రాజు దంపతులు. ఈ నేపథ్యంలో గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంట పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, గుడాల కృష్ణయ్య గౌడ్, నీరటి శేఖర్ ముదిరాజ్, నర్కూడ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, శంషాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ముదిరాజ్ తదితర నేతలు ఉన్నారు. ఈ మేరకు గృహప్రవేశ పూజా వేడుకలో పాల్గొన్న నేతలు..... తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు నీరటి తన్వి రాజు ముదిరాజ్ దంపతులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అభినందనలు తెలిపారు. మరోవైపు గృహప్రవేశ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తో పాటు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులను నీరటి తన్వి రాజు ముదిరాజ్ దంపతులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## లక్ష్మణ్ పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి



ములుగు మండలం, నవంబర్, 23,(నగర నిజం): లక్ష్మక్క పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబంధించిన కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐకెపి సిసి అధికారులు మాట్లాడుతూ ఈ గ్రామానికి సంబంధించి 299 చీరలు రావడం జరిగిందని, ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు ఐకెపి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐకెపిసిసి తాడెం రమేష్, వివో ఏ ఎల్ల స్వామి, గ్రామ సంఘం ఓబీలు, గ్రామ పెద్దలు, మహిళలు, పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్ ,23,(నగర నిజం): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత వర్ష జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి సేవా సమితి గజ్వేల్ వారి ఆధ్వర్యంలో సత్యసాయి పుట్టినరోజు వేడుకలు గజ్వేల్ పట్టణంలోని సత్య సాయి మందిరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటగా జ్యోతి ప్రజ్వలన, వేద పండితులు దేశపతి శంకర శర్మ, సనాతన సారథి, శ్యాంప్రసాద్ శర్మ, సాయి భార్గవ్ శర్మ గారలచే వేద పఠనం జరిగింది. రాయారావు విశ్వేశ్వర్ రావు రచన, స్వరకల్పన చేసి గానం చేయగా, దోర్బల లిఖిత్ సంగీతాన్ని అందించిన పరమపూజ్యుడు సాయి పాటను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, కన్వీనర్ వెంకటేశం, కృష్ణ ఎంఇఓ.మహేశ్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గిరిధర్, చంద్రా రెడ్డి, శ్రీహరి, రాములు, నర్సింగ రావు, సాయి బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల వికాస్ పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆనందపరిచాయు. వాటిలో గెలిచిన వారికి బహుమతి ప్రదానం జరిగింది. చివరగా సత్యసాయిబాబా పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కోసి సాయికి హారతిని సమర్పించి మహా ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయి భక్తులంతా తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అయిత సత్యనారాయణ



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్ ,23,(నగర నిజం):గజ్వేల్ పట్టణంలో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ గౌడ్ బావమరిది నవీన్ గౌడ్ స్వాతి దంపతుల వివాహం అట్టహాసంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ నూతన వధూవరులను నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగిందని అన్నారు.

## బొబ్బాయి పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం



కుకునూరు పల్లి మండలం, నవంబర్, 23,(నగర నిజం): బొబ్బాయి పల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళా సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపిటిసి తూం మహేందర్,ఎంపిటిసి రెడ్డమైన రవీందర్, ఏఎంసి డైరెక్టర్ రెడ్డమైన రవీందర్,ఉప సర్పంచ్ కోలా ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్యమైన మహేష్ ,బోయిన కనకయ్య, కన్యమైన లింగయ్య,కన్యమైన మల్లయ్య, తూం రవీందర్, ప్రజా ప్రతినిధులు, గ్రామములోని మహిళా సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

24 సోమవారం,నవంబర్,2025

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వర్యంలో 29వ రోజు నిత్యాఅన్నదానం

## అన్నదాత ప్రభులు ,పడిపూజ,

## నెమ్మాని సోమేశ్వర శర్మ ఉష,సూర్యనారాయణ పద్మ కుమారి, లోకేశ్వర్ రెడ్డి ప్రశాంతి, గట్టు శ్రవణ్ కుమార్ కోమలి, కుటుంబ సభ్యులు







మన్సూరాబాద్ ,నవంబర్ 23, (నగరనిజం) : మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.


# శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో యాత్రకు ఏర్పాట్లు

యాత్ర బయలుదేరే స్థలం : శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, మనసురాబాద్, ఎల్‌బీ నగర్, హైదరాబాద్.

**వివరాలు నమోదు కోసం**

**ఫోన్ నెంబర్స్: 80196 95959, 79957 92539, 91824 05353**

శ్రీ అయ్యప్ప స్వామి భక్తుల కోసం శ్రీ అయ్యప్ప టూర్స్ ఆధ్వర్యంలో గురు స్వామి కె.సత్యప్రియ నేతృత్వంలో ప్రత్యేక యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ యాత్ర 2025 డిసెంబర్ 1, 10, 18, 29 తేదీలతో పాటు 2026 జనవరి 6న తేదీల్లో బయలుదేరుతారు. ఈ యాత్రలో భక్తులు గొకర్ణ, ఇరుగంజి, మురుగేశ్వర్, కొల్లూరు, ఉడిపి, శృంగేరి,హరినాడ్, ధర్మ స్థలి, కుక్కి, గురువాయూర్, ఏరిమేలి, పంభ, సన్నిధానం, మదురై, శ్రీరంగం, అరుణాచలం, కంచి,తిరుపతి, శ్రీశైలం,హైదరాబాద్ ప్రాంతాలను దర్శించనున్నారు. శ్రీ అయ్యప్ప టూర్స్,శ్రీ అయ్యప్ప పూజ స్టోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యాత్రకు సంబంధించి వివరాలు నమోదు కోసం **ఫోన్ నెంబర్: 80196 95959, 79957 92539, 91824 05353** నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు గురు స్వామి జి.పాలచంద్రారావు తెలిపారు. యాత్రికుల సౌకర్యార్థం వసతి, భోజనం, దర్శన ఏర్పాట్లు సమగ్రంగా చేయబడ్డాయని నిర్వాహకులు పేర్కొన్నారు.


# తాళ్లపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

### దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్ పేట భూంపల్లి మండలం, నవంబర్, 23,(నగర నిజం): తాళ్లపల్లి గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలు దేశ ప్రధానిగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, భూములు పంచడంతోపాటు అనేక సంస్కరణలు చేపట్టిన ఉక్కు మహిళ, మాజీ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ పేరుపైన తెలంగాణలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందజేస్తుంది అని తెలిపారు. తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుక అందజేసినందుకు వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి అక్బర్, సిఏ పాతూరు స్వప్న, పంచాయతీ సెక్రెటరీ అమరేష్, కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్ వేల్పుల యాదగిరి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, గోపరి లక్ష్మీ రమేష్, బొమ్మరపు సుకన్య, ఎల్లం యాదవ్, కందుకూరి బాల్ రాజ్ గౌడ్, పొట్టేల పరుశురాలు, ఫీల్డ్ అసిస్టెంట్ గోపర్ స్వామి పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం ఖాయం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఆంక్ష రెడ్డికి ఇవ్వడం పట్ల హర్షం

### కాంగ్రెస్ పట్టణ ప్రధాన నక్క రాములు గౌడ్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,23,(నగర నిజం): సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని తూముకుంట ఆంక్ష రెడ్డికి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం మహిళకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పట్ల ఉన్న గౌరవమే దీనికి నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూముకుంట ఆంక్ష రెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి కేటాయించడంతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం మొదలైందని గతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఏ విధంగా పనిచేశారో అదే విధంగా తూముకుంట ఆంక్షరెడ్డి సారథ్యంలో సైతం పనిచేస్తామన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నర్సారెడ్డి ఎనలేని సేవలందించారని నర్సారెడ్డి కుమార్తె కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తుందన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా మెజార్టీ స్థానాలు కైవాసం చేసుకుంటుందని భీమా వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట ఆంక్ష రెడ్డి సారథ్యంలో కార్యకర్తలమంతా పని చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి అశోక్ గుప్తా,మన్నే అరుణ్ కుమార్, పూజారి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, నవంబర్ ,23,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 3వ వార్డుకు చెందిన గుజ్జ లావణ్య కీర్తిశేషులు భాస్కర్ కూతురు వివాహా వేడుకలలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడెం శ్రీనివాస్ రెడ్డి, చిట్కుల శివారెడ్డి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గుజ్జ లావణ్య వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎన్నికైన ఆంక్షరెడ్డికి అభినందనలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదుగాని శివులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్,23,(నగర నిజం): సిద్దిపేట జిల్లా యంగ్ డైనమిక్ లీడర్ ఆంక్షరెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని క్యాడర్లో రెట్టింపు ఉత్సాహం నింపుతుందని అన్నారు.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదుగాని శివులు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి మహిళకు కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహిళల పట్ల ఉన్న గౌరవమే దీనికి నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళుతూ అధిక స్థానాలు కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ నగర్ కమిటీ ప్రారంభోత్సవం





కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నగరరిజం ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో ఎన్టీఆర్ నగర్ కమిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, బీజేపీ నాయకుడు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, దూలప్ప, తెలంగాణ సాయి, శివ శెట్టి, తిరుపతి యాదవ్, శివారెడ్డి, సుంకారి, చందు, విశ్వనాథ్, వీరాచారి, శివా నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# మహదేవపురంలో ఘనంగా మహా పడిపూజ మహోత్సవం




కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నగరరిజం ప్రతినిధి): ఎన్టీఆర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో గాజులరామారం మహదేవపురంలో నిర్వహించిన ఎస్.ఎస్. మోటార్స్ విశ్వేశ్వర రెడ్డి గురుస్వామి గారి ఆధ్వర్యంలో, రామ్ శర్మ గారి కరకమలములచే జరిగిన మహా పడిపూజ మహోత్సవం ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి వారి ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి గారు హాజరై, అయ్యప్ప స్వామి వారి దివ్య దర్శనమును గావించి, స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలను పొందారు.




# కొంపల్లిలో ఘనంగా జరిగిన వివాహ విందు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 23 (నగరనిజం ప్రతినిధి): కొంపల్లి సిద్ధి కన్వెన్షన్‌లో జరిగిన వివాహ విందు (రిసెప్షన్) వేడుకలో మిత్రులు రాందాస్ గౌడ్ గారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.**

# వనపర్తి జిల్లాలో జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత పర్యటన




వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 23 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లాలో ఆదివారం నాడు జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత పర్యటన ముందుగా ఉదయం కొత్తకోట మండలంలో కానాయిపల్లి గ్రామంలో చేనేత కార్మికులు వాళ్ళ వృత్తి పట్ల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా శంకర సముద్రం ఆర్ అండ్ ఆర్ బూ నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ శిశువు ఆసుపత్రికి సందర్శించి చికిత్స పొందుతున్న బాధితులను అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు కడుకుంట్ల గ్రామాలలో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది పెబ్బేరు మండలంలో కొత్తపల్లి గ్రామంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ను సందర్శించిన గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పై సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది మీ సమస్యలపై కచ్చితంగా మీకు అండగా ఉంటానని వివిధ అధికారులతో మాట్లాడి మీకో సమస్యలను పరిష్కరించి విధంగా చర్యలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ యొక్క పర్యటన ప్రజల సమస్యలపై సోమవారం నాడు కూడా ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు , ఆమెతోపాటు గ్రామాలలో మహిళలు జాగృతి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా డిసీసీ అధ్యక్షులుగా నియమితులైన స్పోర్ట్స్ అత్తారిటి చైర్మన్ శివసేన రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన


## విశ్వనాథం లక్ష్మి వెంకటరమణ -విశ్వనాథ సాయి తేజ



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 23 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)కొత్తకోట పట్టణంనికి చెందిన తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ ఆదివారం నాడు వనపర్తి జిల్లా డి సి సి అధ్యక్షులు గా నియమితులైన స్పోర్ట్స్ అత్తారింటి చైర్మన్ శివసేన రెడ్డికి ఆర్థిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నాళ్లుగానో కాంగ్రెస్ పార్టీకి యువ రక్తం రావాలనే యువతకు అవకాశాలు ఇస్తే పార్టీలో మార్పు వస్తుందని భావన కూడా ఉన్నది గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది యూత్ గెలిచినప్పటికీ రానున్న ఎన్నికలతో నాటికి కొత్త నాయకులను తయారు చేయవలసిన అవసరం ఉంది ఈ నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన. యువరక్తం వనపర్తి డిసిసిబి అధ్యక్షునిగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె శివసేన రెడ్డి ని నియమించిన శుభ సందర్భంగా కి . అలాగే రాబోవు నియోజకవర్గాల పునర్విభజన సందర్భంగా కొత్తవారికి అవకాశం ఇస్తే రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి డిసిసిబి అధ్యక్షులు పోటీపడే అవకాశం ఉంటుందని. అవధులు లేని ప్రేమానురాగాలతో జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వనపర్తి డిసిసిబి అధ్యక్షునిగా. కె శివసేన రెడ్డి కి ఆనందంగా కొనసాగాలని కోరుకుంటూ మీ కొత్తకోట స్థానికులు శ్రీ విశ్వనాథం లక్ష్మి వెంకటరమణ . విశ్వనాథ సాయి తేజ . విశ్వనాథ రవితేజ . విశ్వనాథం చాత్విక్. విశ్వనాథం సిద్ధాంత్

# నీరటి తన్వి రాజు ముదిరాజ్ గృహప్రవేశం వేడుకలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్

## నీరటి తన్వి రాజు దంపతులకు అభినందనలు తెలిపిన ఈటెల




రాజేంద్రనగర్,నవంబర్ 23(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఈటెల రాజేందర్ ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ పర్యటించారు. ఈ మేరకు శంషాబాద్ మాజీ జెడ్పీటీసీ, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్ నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొన్నారు ఈటెల రాజేందర్. ఈ మేరకు సత్యనారాయణ స్వామి వ్రతం వేడుకలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన ఈటెల రాజేందర్.... నీరటి తన్వి రాజు ముదిరాజ్ దంపతులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ కు నీరటి తన్విరాజ్ దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నేత కనకమామిడి కిట్టు, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నేత సురేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నేతలు యాటకారి సిద్ధేశ్వర్ ముదిరాజ్ (సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్), నీరటి శేఖర్ ముదిరాజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# షుగర్, కిడ్నీ సమస్యలతో అనారోగ్యానికి గురైన తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్

## ప్రధాన కార్యదర్శి రాస్నం ప్రశాంత్ కుమార్

# ఆదుకోవాలని కోరుతున్న కుటుంబీకులు



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 23:షుగర్, కిడ్నీ వ్యాధుల సమస్యలతో తాండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాస్నం ప్రశాంత్ కుమార్ అనారోగ్యానికి గురైనారు. ఇటీవల నిమ్స్ ఆసుపత్రి హైదరాబాద్ లో వైద్యం చేయించుకుని డిశ్చార్జ్ అయ్యి తాండూర్ కి వచ్చారు. ఆయన ఆరోగ్యం కుదుట పడుటలేదు. ఆయన ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా దయాలసిస్(రక్త శుద్ధి) చేయాల్సి వస్తుందని తల్లితండ్రులు రాస్నం బస్వలింగం, రాణేమ్మ లు ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు కుటుంబ పెద్ద దిక్కు షుగర్, కిడ్నీ సమస్యలతో ఉండడంతో ఆర్థిక భారాన్ని భరించలేక తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నామని వాపోయారు.యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన రాస్నం ప్రశాంత్ కుమార్ తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో చురుకుగా ఉండేవారు. ప్రజల్లో కూడా తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం కిడ్నీ, షుగర్ సమస్య కారణంగా అనారోగ్యానికి గురై మంచాన పడ్డారు. దయాలసిస్ ఒకరోజు తర్వాత ఒకరోజు తప్పనిసరిగా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కుటుంబీకులు తెలిపారు.ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కుటుంబీకులు విజ్ఞప్తి చేశారు.

# నూతన డిసిసి అధ్యక్షులు ధారాసింగ్‌కి శుభాకాంక్షలు తెలిపిన డా.సంపత్ కుమార్


## గిరిపుత్రుడికి పదవి దక్కడంతో హర్షం వ్యక్తం చేసిన నాయకులు, ప్రజలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 23 :వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పెద్దముల్ మాజీ జడ్పిటిసి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ ను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బివీజి ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసి అధ్యక్ష పదవి కోసం ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు పోటీ పడినప్పటికీని కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న గిరి పుత్రుడికి ఈ అవకాశం లభించడంతో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ కౌన్సిలర్ లింగదల్లి రవికుమార్, సీనియర్ నాయకులు కోర్వార్ నగేష్, శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయం డైరెక్టర్ నీరటి రామలింగం, యువనాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాము జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ధారాసింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన

## శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయ డైరెక్టర్ నీరటి రామలింగం, సీనియర్ జర్నలిస్ట్ నర్సింహా



**నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 23 :::వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పెద్దముల్ మాజీ జడ్పిటిసి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ ను ఆయన నివాసంలో శ్రీ పోట్లీ మహారాజ్ దేవాలయ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రామలింగం, సీనియర్ జర్నలిస్ట్ నర్సింహా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.**



# శుభ కార్యక్రమాలలో పాల్గొన్న ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

నగరనిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 23 ::ఆత్మీయులు, సన్నిహితుల ఆహ్వానం మేరకు తాండూర్,పరిగి నియోజకవర్గలలో జరిగిన పలు శుభ కార్యక్రమలకు హాజరైన ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందే శ్రీ వినమ్ర నివాళి అర్పిస్తూ.......



ఎల్బినగర్ నవంబర్ 23, (నగర నిజం) అందే శ్రీ అందే శ్రీ, అందనంత దూరానికి ఎగిరిన స్వర్గ శ్రీ తెలంగాణ తల్లికి అక్షరాలు పూమాల అల్లిన, కవితా, నదులకు పల్లవి నేర్పిన పల్లవిశ్రీ, తెలంగాణ లోని గాణనికి ప్రాణం పోయిన విద్యాశ్రీ, త్రిలింగ దేశానికి జాతీయగీతాన్ని ఇచ్చిన పితాశ్రీ , అక్షరాలలో అగ్ని కాళికలు పుట్టించిన ఉద్యమశ్రీ , బడబాగ్నిని స్వరంలో బంధించిన తాండవశ్రీ, ఆకలిని అస్రాలుగా మార్చిన యొదశ్రీ, కన్నీళ్లను, తన్నీరుగా మార్చిన భగీరథశ్రీ, అవమానాలను దిగమింగిన బోళాశ్రీ, జయహెూ జయహెూ తెలంగాణ ప్రసాదించిన వరాశ్రీ అందే శ్రీ , అందెశ్రీ , జోహార్లు నీకు అమరశ్రీ,

**:డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,**

# శ్రీరామ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ ఘనంగా ప్రారంభం





హయత్ నగర్, 23 నవంబర్, (నగర నిజం) హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌ను మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బీఆర్ఎస్ మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు నాణ్యమైన చర్మ, జుట్టు చికిత్సలు అందించేందుకు ఈ క్లినిక్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. హయత్ నగర్ పరిసరాల్లో ఇలాంటి ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని అన్నారు. నిర్వాహకులు వైద్యులు డాక్టర్ వి. మనోజ్ఞ ,డాక్టర్ కే.అక్షిత ,డాక్టర్ చెవుగాని శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో సేవలు ఇవ్వడానికి క్లినిక్ సిద్ధంగా ఉందని తెలిపారు. చర్మవ్యాధులు, జుట్టు ఊడటం, లేజర్ చికిత్సలు, హెయిర్ గ్రోత్ ట్రీట్మెంట్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పవన్ సాయి హాస్పిటల్ ఎండి ఆలేటి శ్రీనివాస్ గౌడ్, సిఐ నాగరాజు గౌడ్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెవుగాని జానయ్య గౌడ్, సింహాచలం పాల్గొన్నారు.





# దిల్సుఖ్‌నగర్‌లో ముకుంద సిల్క్స్ ఘనంగా ప్రారంభం






ఎల్బీనగర్, నవంబర్ 23 (నగర నిజం): దిల్సుఖ్‌నగర్ మెయిన్ రోడ్‌లోని పిల్లర్ నం. 1528 సమీపంలో ముకుంద జ్యువెలర్స్ వారి ముకుంద సిల్క్స్ నూతన శాఖను డైరెక్టర్లు నరసింహ రెడ్డి, ఆశుతోష్ రెడ్డి, బృంద రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హబ్సిగూడ, సంగారెడ్డి ప్రాంతాల్లో విజయవంతంగా కొనసాగుతున్న రెండు బ్రాంచ్‌ల తరువాత మూడో బ్రాంచ్‌ను దిల్సుఖ్‌నగర్‌లో ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కస్టమర్లకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటులో ధరల్లో అందించడమే తమ ముఖ్య లక్ష్యమని, నాణ్యతపై రాజీ పడనని స్పష్టం చేశారు. కస్టమర్ల విశ్వాసమే తమ పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్లు: ?3,000 పైగా వస్త్రాల కొనుగోలుపై 3 గ్రాముల వెండి ఉచితం (ఆఫర్: నవంబర్ 23–30 వరకు) మొదటి 1000 మంది కస్టమర్లకు కేవలం 49/–కే సారీస్ మొదటి 500 మంది మహిళలకు కేవలం 111/–కే ఫ్యాన్సీ పట్టు శారీ, అంతేకాకుండా, సారీస్, ఉమెన్స్ వేర్, ప్యూర్ కంచి, హై ఫ్యాన్సీ సారీస్, హై ఫ్యాన్సీ డ్రెస్సెస్, డ్రెస్ మెటీరియల్స్ వంటి విభాగాలలో ప్రత్యేక ఆఫర్లు లభిస్తున్నాయి. కాలనీ వాసులు, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# భవానీనగర్‌లో కొత్త పార్క్‌ను సందర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

## పుట్టపర్తి సాయిబాబా ఆలయ అభివృద్ధికి భరోసా





ఎల్‌బీనగర్, నవంబర్ 23, (నగర నిజం): ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి భవానీనగర్‌లో తాజాగా ఏర్పాటు చేసిన పార్క్‌ను సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్ నిర్మాణం, వసతుల ఏర్పాటు, పచ్చదనం పెంపు వంటి అంశాలపై అధికారులతో చర్చిస్తూ స్థానికులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. తరువాత అదే కాలనీలోని పుట్టపర్తి సాయిబాబా గుడిలో జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, భవానీనగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, అసోసియేషన్ సభ్యులు సంతోష్, తులసి కృష్ణ గౌడ్, శేషకుమారి, ఆదినారాయణ, చందు, విట్టల్ రెడ్డి, ప్రసాద్, తిరుపతయ్య, మురళి, ఆర్‌కే, జలంధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వరంలో అల్పాహారం పంపిణీ



వనస్థలిపురం, నవంబర్ 23, (నగర నిజం) : సామాజిక సేవలో భాగంగా కృష్ణ గోపాల్ సేవా సమితి వారు శనివారం సరూర్ నగర్ పరిధిలోని అనాధాశ్రమంలో ఉన్న చిన్నారులకు అల్పాహారం పంపిణీ చేశారు. సేవ భావనతో తమ సమితి తరఫున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని సమితి అధ్యక్షుడు కపిల్ అగర్వాల్ తెలిపారు. అనాధ పిల్లలకు తిండి అందించడం, వారికి ఆత్మవిశ్వాసం కలిగించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అభిప్రాయపడ్డారు.అనాథ శిశువుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం తమకు నిజమైన ఆనందమని ఉపాధ్యక్షుడు నరోత్తం కుమార్ అన్నారు. వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల్లో అన్నదానాలు, దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ సచిన్ అగర్వాల్లు తెలిపారు. సేవ కార్యక్రమాలను ఇంకా విస్తరించే దిశగా సమితి కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనోజ్ గుప్తా, కుష్ అగర్వాల్, సమితి సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





ఎల్బినగర్ నవంబర్ 23, (నగర నిజం) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్టు రీజనల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గ్రంథాలయ సంఘం సెక్రటరీ, సిటీ కళాశాల హైదరాబాద్ గ్రంథపాలకులు డాక్టర్ చేగోని రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ఆధునిక సమాజ చైతన్య కేంద్రాలు గ్రంథాలయాలే. భవిష్యత్తు గ్రంథపాలకులు కావాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్, డిజిటల్ లైబ్రరీ నైపుణ్యాలు తప్పనిసరి. పాఠకుడికి అవసరమైన సమాచారాన్ని ఖచ్చితంగా అందించగలగడం గ్రంథపాలకుడి ప్రధాన బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే నెట్‌వర్కింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రంథాలయ సమాచార శాస్త్రం ఇన్‌చార్జ్ రాజా గౌడ్ మాట్లాడుతూ, "విద్యార్థులు వివిధ గ్రంథాలయాలను సందర్శించి, వాటిలో అందుబాటులో ఉన్న సమాచార వనరులు, సేవలపై అవగాహన పెంపొందించాలి. దీనివల్ల గ్రంథాలయ యాజమాన్యంపై పట్టు పెరుగుతుంది. ఈ నైపుణ్యాలతో భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు సమన్వయకర్త నాగరాజు, డాక్టర్ రాజారాం, కౌన్సిలర్ డాక్టర్ దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వరంలో వృద్ధులకు అల్పాహారం









నాగోల్, 23 నవంబర్ 2025, (నగర నిజం):సామాజిక సేవలో భాగంగా నాగోల్ ప్రాంతంలోని వృద్ధాశ్రమంలో శనివారం కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో 250 నుండి 300 మంది వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. వృద్ధులను ఆదరించే లక్ష్యంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి సమితి సభ్యులు పెద్దఎత్తున స్పందించారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కపిల్ అగర్వాల్ మాట్లాడుతూ వృద్ధుల సేవే మహా సేవ అని తెలిపారు. వృద్ధాశ్రమాలలో నివసిస్తున్న వారికి అవసరమైన సహాయాన్ని భవిష్యత్తులో కూడా అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నరోత్తం కుమార్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, మనోజ్ గుప్తా, కుష్ అగర్వాల్, దినేష్, సునీల్ తో పాటు సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సేవా కార్యక్రమం పట్ల వృద్ధాశ్రమంలో ఉన్న పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మీర్‌పేట్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ పంపిణీ కార్యక్రమం







మీర్‌పెట్/నగరనిజం: మీర్‌పెట్ శ్రీ చైతన్య పాఠశాలలో నాసా కిట్స్ ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బి మహేష్ గారు డిఆర్డిఓ సైంటిస్ట్ మరియు జీ రేఖా లక్ష్మణ్ మీర్పేట్ కార్పోరేటర్ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బి మహేష్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు నాసా యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగినది. ఇవి విద్యార్థులలో దాగి ఉన్న సాంకేతిక వైజ్ఞానిక నైపుణ్యాన్ని పెంపొందించుటకు ఎంతగానో తోడ్పడుతుంది. భవిష్యత్తులో దేశానికి సైంటిస్టుల యొక్క ఆవశ్యకత చాలా ఉందని వివరించడం జరిగింది. విద్యార్థులలో మేధాశక్తిని వెలికితీయడానికి నాసా లాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఒక మంచి వేదిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి మహేష్ గారు మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులకు ఒక మంచి సంకల్పంతో నాసా కార్యక్రమం ప్రారంభించి అందులో భాగంగా విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం కల్పించారు. గత సంవత్సరం నిర్వహించిన నాసా పోటీలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచారు. ఇప్పుడు కూడా విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకొని గత సంవత్సరం కన్నా ఎక్కువ విజయాలు పొందాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి. మహేష్, రఘువంశీ కోఆర్డినేటర్, వేణుగోపాల్ అకాడమిక్ డీన్, నాసా ఇంచార్జ్ డి రమణరెడ్డి మరియు ఇంచార్జీలు , హెచ్ ఓ డి లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వధూవరులకు ఆశీర్వాదాలు తెలిపిన

## రంగారెడ్డి జిల్లా రైతుబంధు మాజీ చైర్మన్ , తుర్కయంజాల్ రైతు సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి




ఇబ్రహీంపట్నం,కొంగరకలాన్, 23 నవంబర్, (నగర నిజం) :ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగరకలాన్ రోడ్డులోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగిన వివాహ వేడుకలో శాగా వెంకటేష్, బాలమణి అన్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల,ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య- బాలమణి పుత్రిక సుస్మిత- రవిచంద్ర , దంపతులను, పలువురు ప్రముఖులు ఆశీర్వదించారు. వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ చైర్మెన్, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దంపతులు ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం, ప్రేమతో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కుటుంబ బంధాలు మనసుకు బలమిచ్చే శక్తి అని, దంపతులు పెద్దల మాట విని, పరస్పరం అండగా నిలిస్తే జీవితం మరింత అందంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ధనంజయ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, స్నేహితులు, బంధువులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వేదికపై సంగీతం, పుష్పాలతో అందంగా అలంకరించగా, అతిథులకు ప్రత్యేక ఆతిథ్యంతో స్వాగతం పలికారు. వేడుక ఘనంగా సాగి ఆనంద వాతావరణాన్ని నెలకొల్పింది.

# వధూవరులకు ఆశీర్వాదాలు తెలిపిన

## ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సతీమణి ముకుందమ్మ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నేత నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సతీమణి మంచిరెడ్డి మౌనిక





ఇబ్రహీంపట్నం,మన్నెగూడ, 23 నవంబర్, (నగర నిజం) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మన్నెగూడ ఆర్ టి ఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న బిఎంఆర్ స్వార్థ కన్వెన్షన్ హాల్‌లో కొంగర రాజిరెడ్డి వాణి రెడ్డి జేష్ట పుత్రిక ఈషా సంజన రెడ్డి %-% సందీప్ రెడ్డి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. వేదిక పూల అలంకరణలు, వెలుగులతో ఆకర్షణీయంగా కనిపించింది. కుటుంబ సభ్యులు, బంధువులు, అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా రైతుబంధు మాజీ చైర్మన్ , తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాట్లాడుతూ వివాహ బంధం పవిత్రమైనదని, పరస్పర నమ్మకం, ప్రేమ, అండదండలతో దాంపత్య జీవితం సాఫీగా సాగుతుందని చెప్పారు. యువతీ యువకులు సంస్కారం, కుటుంబ విలువలను పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సతీమణి ముకుందమ్మ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సతీమణి మంచిరెడ్డి మౌనిక కూడా పాల్గొన్నారు. కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేదికపై ఆశీర్వాదాలు, సంగీతం, సాంప్రదాయ వాతావరణ మధ్య వివాహ వేడుక ఉత్సాహంగా సాగింది. కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరైన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.



